# Bible Stories for Children to Read and Color

# బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి

## 10-దేవాలయమును శుద్ధీకరించుట

(CLEARING THE TEMPLE)



సమర్పించినవారు

బైబిల్ కథలు- చదవండి - రంగులు వేయండి **Bible Stories for Children to Read and Color**



## *10-దేవాలయమును శుద్ధీకరించుట* (CLEARING THE TEMPLE)

*యోహాను 2:13-17*

యెరూషలేము దేవాలయమునకు ప్రజలు చుట్టుప్రక్కల అనేక మైళ్ళ దూరమునుండి వచ్చెదరు. బలులను అర్పించుటకు అంత దూర ప్రదేశములనుండి జంతువులను తీసికొనివచ్చుట కష్టము గనుక యెరూషలేములోనే వాటిని కొనెదరు. ఆ క్రమములో దేవాలయములో కానుకలు సమర్పించుకొనుటకు సరియైన పైకము మార్చుకొనుట కొరకు యెరూషలేము ధానాగారమునకు వెళ్ళెదరు.

అందువలన ప్రజల సౌలభ్యముకొరకు దేవుని మందిరములోనే వ్యాపారా నిర్వాహకులు వ్యాపారము చేసుకొనుటకు, ధనాగార నిర్వాహకులు ధనమును మార్చుకొనుటకు ప్రజలకు అవకాశములు కల్పించిరి. ఒక దినము యేసు ఆ దేవాలయమునకు రాగా, అక్కడ ఈ వ్యాపార కార్యకలాపముల శబ్దములన్నియు వినెను. ఆయన అది విని మరియు చూచి మిక్కలి విచారించెను. దేవుని ఇల్లు అనునది అంగడులు నిర్వహించుకొనుటకు కాదు. ఆయన దేవాలయము దేవుని వాక్యమును విను స్థలమేకాని కొనుటకు మరియు అమ్ముటకు కాదు. అందువలన దేవుని ఇల్లు శుద్ధీకరింపబడవలసిన అవసరము ఉన్నది. అందువలన యేసు అమ్మువారిని వ్యాపారనిర్వాహకుల నందరిని వెలుపలకు తరిమివేసెను. వారు అక్కడకు సంబంధించినవారుకారు. 'ఆయన ఇల్లు ప్రార్థనా మందిరమేగాని, వ్యాపారము నిర్వహించు అంగడికాదు' అని యేసు చెప్పెను.

ప్రార్థన

ప్రియమైన యేసు, మీవాక్యమును మేము సంతోషముగా విని నేర్చుకొందుము. మీ వాక్యములో మమ్మును భద్రపరచుము, అందువలన మేము నిన్ను మారక్షకునిగా నమ్మి మీయందు విశ్వాసముంచి రక్షింపబడుటకు సహాయము చేయుము. ఆమెన్.

చిన్న బిడ్డలకొరకు కంఠత వాక్యము

కీర్తనలు 122:1

"యెహోవా మందిరమునకు వెళ్ళుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని."

# కందిరీగ



కందిరీగ తన ఇంటిని కాపాడుకొనుటకు మంచి నేర్పును కలిగియుండుటలో ప్రఖ్యాతి చెందినది. ఈ కందిరీగ శక్తివంతమైన ముల్లును కలిగియుండి అనేకసార్లు తన శత్రువులను కుట్ట గలదు.

యేసు కూడా ఈ కందిరీగ వలెనే పనిచేసి యెరూషలేము దేవాలయములోని చెడ్డప్రజలను తన కొరడాతో అనేక సార్లు కొట్టి వారిని వెళ్ళగొట్టి మందిరమును కాపాడినాడు.

# కీర్తనలు 68:1-6

1 దేవా, లేచి నీ శత్రువులను చెదరగొట్టుము. ఆయన
శత్రువులు అందరూ ఆయన దగ్గర్నుండి పారి
పోయెదరుగాక!
2 గాలికి ఎగిరిపోయే పొగలా నీ శత్రువులు చెదరి
పోవుదురుగాక. అగ్నిలో మైనం కరిగిపోయేలా నీ
శత్రువులు నాశనం చేయబడుదురుగాక.
3 కాని మంచి మనుష్యులు సంతోషంగా ఉన్నారు.
మంచి మనుష్యులు దేవునితో కలసి సంతోషంగా
గడుపుతున్నారు. మంచి మనుష్యులు ఆనందం
అనుభవిస్తూ సంతోషంగా ఉన్నారు.
4 దేవుని స్తుతించండి. ఆయన నామమునకు
స్తుతులు పాడండి. ఆయనకు మార్గం సిద్ధపర
చండి. ఆరణ్యంలో ఆయన తన రథం మీద
వెళ్తాడు. ఆయన పేరు యాహ్.* ఆయన
నామాన్ని స్తుతించండి.
5 ఆయన పవిత్ర ఆలయంలో దేవుడు అనాధలకు
తండ్రిలా ఉన్నాడు. దేవుడు విధవరాండ్రను గూర్చి
జాగ్రత్త పుచ్చుకొంటాడు.
6 ఒంటరిగా ఉన్న మనుష్యులకు దేవుడు ఒక ఇంటిని
ఇస్తాడు. దేవుడు తన ప్రజలను కారాగారం నుండి
విడిపిస్తాడు. వారు చాలా సంతోషంగా ఉన్నారు.
కాని దేవునికి విరోధంగా తిరిగే మనుష్యులు
దహించు సూర్య వేడిమిగల దేశంలో నివసిస్తారు.

Translated by CLCI Bible College - Nidubrolu